# మనం
## నల్లగొండ
### సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం | 16 | ఫిబ్రవరి | 2023 | పేజీలు : 6




## వైకుంఠదామా పనులను పరిశీలించిన కలెక్టర్



**సూర్యాపేట ఫిబ్రవరి 15 మనం ప్రతినిధి:** అత్యాధునిక వసతులతో పట్టణంలోని సద్దల చెరువు సమీపంలో నిర్మిస్తున్న వైకుంఠ దామ పనులను బుధవారం కలెక్టర్ ఎస్ వెంకట్రావు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... దీనిలో మొక్కలను పెంచి ప్రజలకు ఆహ్లాద వాతావరణం కల్పించాలని సూచించారు. వైకుంఠ దామం ఎంట్రెన్స్ ప్లాజా సుందరంగా ఉండాలని, దీనిలో నిర్మిస్తున్న శివుని విగ్రహాన్ని, కోల్డ్‌స్టోరేజ్, టాయిలెట్స్, దింపుడుగాలం, పూజా మండపం, అంతర్గత రోడ్లు, విద్యుత్, క్రిమిటోరియం పనులను ఆయన పరిశీలించి త్వరతగతిన పూర్తి చేయాలని కమిషనర్ రామాంజుల రెడ్డిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్, మున్సిపల్ డీఈ దుర్గ ప్రసాద్, సంపత్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

# దిగ్విజయంగా నిర్వహించాలి

### – జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**భువనగిరి, ఫిబ్రవరి 15(మనం న్యూస్):** శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలను దిగ్విజయంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. బుధవారం కాన్ఫరెన్సుహాలులో సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకల నిర్వహణకు గాను సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సంధర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహరాజ్ భోధించిన ధర్మ భోధనలు, ఆశయాలు ప్రజలందరికి తెలియాలని, రాష్ట్ర ప్రభుత్వం వారి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నదని, దానిలో భాగంగానే జయంతి వేడుకల నిర్వహణకు సంబంధజంచి శాసనసభ్యులు చైర్మన్‌లుగా నియోజకవర్గస్థాయి కమిటీలను నియమించడం జరిగిందని, భువనగిరి నియోజకవర్గానికి జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి మాన్యానాయక్, ఆలేరు నియోజకవర్గానికి జిల్లా ఎక్సైజ్ అధికారి నవీన్‌కుమార్, కన్వినర్‌లుగా నియమించడం జరిగిందని తెలిపారు. ఇలాంటి వేడుకల ద్వారా సంత్ సేవాలాల్ భోధించిన ఆలోచనలు, ఆశయాలు, ప్రభోదాలు ప్రజలందరికి తెలియాలని అందుకోసం సేవాలాల్ కమిటీలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, వేడుకలు దిగ్విజయంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సిహెచ్ కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ది అధికారి, ఇంచార్జ్ గిరిజన సంక్షేమ అధికారి మందడి ఉపేందర్‌రెడ్డి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి భుక్యామాన్యా, జిల్లా ఎక్సైజ్ అధికారి నవీన్‌కుమార్, ఎస్‌సి కార్పోరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్యాంసుందర్, జిల్లా ఎస్‌సి అభివృద్ధి అధికారి జయపాల్‌రెడ్డి, తహశీల్దార్ వెంకట్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ నాగిరెడ్డి, మోతీలాల్ స్థపతి పాల్గొన్నారు.



# మీడియాకు కష్టకాలమే: విహెచ్

**సూర్యాపేట టౌన్ ఫిబ్రవరి 15 మనం న్యూస్:** ప్రస్తుతం భారత దేశంలో మీడియాకు కష్టకాలమేనని, ప్రధాని మోడీ చేతుల్లో అవినీతిని, అక్రమాలను ప్రశ్నిస్తున్న మీడియా సంస్థలపై ఐటి దాడులు చేస్తు స్వేచ్ఛ లేకుండా చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మాజీ శాసన సభ్యుడు వి హనుమంతరావు విమర్శించారు. బుధవారం పట్టణంలోని జిల్లా కాంగ్రెస్ కార్యలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపి అనతి కాలంలోనే ప్రజా స్వామ్యాన్ని కూనీ చేస్తు, కార్పోరేట్ల సంస్థలకు కొమ్ము కాస్తుందని అన్నారు. గోద్రా అల్లర్ల పై డాక్యూమెంటరీని తీసిని బిబిసి పై అక్రమంగా ఆధాయపన్ను శాఖ ద్వారా సోదాలు నిర్వహించడం పత్రిక స్వేచ్చను భంగం కలిగించడమేనని అన్నారు. దేశంలో పత్రికలకు స్వేచ్ఛలేదన్న ఆయన ఇలాంటి సంఘటనలు తమ(కాంగ్రెస్) హయంలో జరుగలేదని గుర్తుచేశారు. నాటి నుండి వాస్తవాలను బహిర్గతం చేయటమే పత్రికల పని అని, వాస్తవాలలో ఉన్న సత్యాన్ని గ్రహించి తప్పులను సరిదిద్దుకునేందుకు ప్రయత్నం చేయాలే తప్ప వాటిపై కక్ష పూరితమైన చర్యలు తీసుకోకుడదని అన్నారు. బీజేపి పాలనలో ప్రతి పక్షనాయకులనే కాక పత్రికలను కూడా వదలకుండా కక్షకట్టి వాటిని తమవైపుకు తిప్పుకోవడం ఆ పార్టీకే సాధ్యమైందని అన్నారు. నచ్చని వారిపై ఈడీ, ఐటి కేసులు బనాయించి అక్రమంగా అరెస్టులు చేయిస్తున్న బీజేపి ఆధానీ పై వస్తున్న ఆరోపణలపై ఎందుకు ప్రశ్నించటంలేదని విమర్శించారు. రాహుల్ గాంధీ పార్లమెంట్ సమావేశంలో అడిగిన ప్రశ్నలకు ఎందుకు సమాధానం చెప్పకుండా దాటవేశారని ఎద్దేవా చేశారు. నూటికి 90 శాతం వాస్తవాలను పత్రికలు ప్రచురిస్తాయని తెలిపారు. అదేవిధంగా దేశంలో, రాష్ట్రంలో ఉన్న పత్రికలు ఇప్పటికైన 6లో...

# రోడ్డు భద్రత ప్రతి పౌరుడి బాధ్యత

### వాహనదారులు అన్ని పత్రాలు కలిగి ఉండాలి
### ప్రధాన కూడలిలో సిసి టివి కెమెరాలను ఏర్పాటు చేయాలి
### పోలీస్ నెలవారి సమీక్ష సమావేశంలో ఎస్పీ రాజేంద్ర ప్రసాద్



**సూర్యాపేట ఫిబ్రవరి 15 మనం ప్రతినిధి:** రోడ్డు భద్రత ప్రతి పౌరుని బాధ్యత అని జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ అన్నారు.బుధవారం జిల్లా పోలీస్ కార్యలయంలో ఆ శాఖ అధికారులతో నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.... ప్రజలతో మమేకమై భాగస్వామ్యం చేసి జనంతో స్నేహపూర్వక పోలీసింగ్ చేయాలని అధికారులు పరస్పరం సమన్వయంతో కలిసి విధులను నిర్వహించుకోవాలన్నారు. గ్రామలు, కానీలలో వ్యాపార సముధాయల సమీపంలో సిసి టివి కెమెరాలను ఏర్పాటు చేసుకునేందుకు ప్రజలకు అవగాహన కల్పించి వాటి ఉపయోగం, అవశ్యకతను వివరించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంటలిజెన్స్ బాగా సేకరించాలని, ఏమైన అవాంఛనీయ సంఘటనలు అక్రమ వ్యాపారం అసాంఘీక కార్యక్రమాలు జరుగకుండా పటిష్టమైన చర్యలను చేపట్టాలని, వాహనాల తనిఖీలలో జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. ప్రతిరోజు జిల్లా అంతట వాహానాల తనిఖీలు నిర్వహిస్తు, ప్రమాదాల నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం చేయాలని 6లో...

# పారదర్శకంగా దేహదారుడ్య పరీక్షలు

### – జిల్లా యస్.పి అపూర్వరావు




**నల్లగొండ, ఫిబ్రవరి 15 (మనం న్యూస్) :** జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియం లో పోలీస్ కానిస్టేబుల్/యస్.ఐ దేహదారుడ్య పరీక్షలను జిల్లా యస్.పి కె. అపూర్వ రావు ఆద్వర్యంలో ప్రత్యేక అధికారి డాక్టర్ పి. శబరీష్ పర్యవేక్షణలో బుధవారం సాంకేతిక పరిజ్ఞానం తో పారదర్శకంగా అభ్యర్థులకు దేహదారిడ్య పరిక్షలు నిర్వహించారు. 600 మంది అభ్యర్థులకు 468 అభ్యర్థులు హాజరు అయినట్లు ఎస్పీ తెలిపారు. వీరిలో 106 మంది అభ్యర్థులు (ఫిజికల్ టెస్టు) దేహదారుడ్య పరీక్షలలో ఉత్తీర్ణత సాధించారని అన్నారు.132 మంది అభ్యర్థులు గైరాజరైనారని అన్నారు. గ్రౌండ్లో అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూస్తూ, అత్యవసర సమయంలో అంబులెన్స్, మెడికల్ బృందం, మున్సిపాలిటీ మొబైల్ టాయిలెట్ వెహికిల్‌ను, అభ్యర్థులకు మంచినీటి తదితర సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

## రజకులకు అనేక సంక్షేమ పథకాలు : ఎంఎల్ఏ కంచర్ల భూపాల్‌రెడ్డి



**నల్గొండ, ఫిబ్రవరి 15(మనం న్యూస్) :** కేసీఆర్ సారథ్యంలో రజకుల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కేసీఆర్ కి దక్కిందని స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రూ 57 లక్షలతో బీసీ సంక్షేమ శాఖ, రజక ఫెడరేషన్ సమన్వయంతో పట్టణంలోని 28వ వార్డులో బెంగళూరు తరహా ఆధునిక దోబీ ఘాట్ అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి మున్సిపల్ కమిషనర్ రమణ చారిలతో కలిసి ప్రారంభించారు. రజకులు మురికి కాల్వలో బట్టలు ఉతికి అనారోగ్యానికి గురి కాకుండా , హార్దికంగా బలోపేతానికై ముఖ్యమంత్రి కేసీఆర్ బెంగళూరు తరహా ఆధునిత దోబిఘాట్ నిర్మాణం 100% సబ్సిడీతో నిర్మించడం జరిగిందన్నారు.లక్ష మందికి పైగా నెలకు 250 ఉచిత విద్యుత్ యూనిట్లు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ ధోపి గట్టును రజక సోదరులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎంబీసీ జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ తెలంగాణలో రజకులకు నాయి బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్ అందించిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కింది అన్నారు. కేంద్రంలో బిజెపి బిసి వ్యతిరేకత విధానం పాలన సాగిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, జిల్లా వెనుకబడిన తరగతుల జిల్లా అధికారి, పుష్పలత, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష లు చక్రహరి రామరాజు, నాయకులు కంది సూర్యనారాయణ, కౌన్సిలర్లు ఎడ్ల శీను, కొమ్ము నాగలక్ష్మి, వట్టిపల్లి శ్రీనివాస్, ఖయ్యూం బేగ్, ఊట్కూరు వెంకటరెడ్డి, రజక సంఘం నాయకులు చిలక రాజు చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## లాటరీ పద్ధతిలో డబుల్ బెడ్ రూమ్ లు కేటాయింపు..

**బీబీనగర్, ఫిబ్రవరి 15 (మనం న్యూస్)** : డబుల్ బెడ్ రూమ్ పథకంలో భాగంగా మండల కేంద్రంలో నిర్మించిన 11 ఇండ్లకు ధరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు తహసీల్దార్ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో లాటరీ పద్ధతిలో బుధవారం కేటాయించారు. ఇందులో ఎస్సీ కోటాలో నలుగురికి కేటాయించగా దండు బురాన్, ముక్కెర్ల అంజమ్మ, మూల యాదిలక్ష్మి, కావలి అరుణకు అవకాశం దక్కగా ఎస్టీ కోటాలో ఇద్దరు కుంభం పోచమ్మ, అంగడి ఎల్లమ్మ, మైనార్టీ కోటా ఒక్కరిలో సలీమా సుల్తానా, జనరల్ కోటా నలుగురిలో కూయ రాజెందర్, కొకసి శోభ, పలుసం అరుణ, సుచి స్మితాకర్ ల పేర్లు ఖరారయ్యాయి. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి గోళి ప్రణీతాపింగల్ రెడ్డి, సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్, మండల ప్రత్యేకాధికారి అన్నపూర్ణ, ఎంపీటీసీలు గోలి నరేందర్ రెడ్డి, టంటం భార్గవ్, ఉపసర్పంచ్ దస్తగిరి, వార్డు సభ్యులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.





**రోడ్డుపై బైఠాయించిన మహిళలు..**

డబుల్ బెడ్ రూమ్ లు 11 ఉండగా 157 మంది ధరఖాస్తు చేసుకున్నారు. దీంతో ధరఖాస్తు చేసుకున్న తమకు దక్కలేదన్న ఆవేదనతో మనస్తాపానికి గురైన మహిళలు అర్హులైన పేదవారందరికీ ఇండ్లను కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వరంగల్ – హైదరాబాద్ జాతీయ రహదారిపై బైఠాయించి తమ నిరసన వ్యక్తం చేశారు.

## ఘనంగా ధర్మభిక్షం జయంతి వేడుకలు



**భూదాన్ పోచంపల్లి,ఫిబ్రవరి 15(మనం న్యూస్):** మున్సిపల్ కేంద్రంలోని నేతాజీ చౌరస్తా వద్ద గౌడ సంఘం ఆధ్వర్యంలో ధర్మభిక్షం 101వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది,ఈకార్యక్రమంలో కోయ్యడ నర్సింహ్మాగౌడ్, గునిగంటి మల్లేష్‌గౌడ్, కండె యాదయ్యగౌడ్, దుర్గదాస్, బోడిగే లింగంగౌడ్, తండ రమేష్‌గౌడ్, గునిగంటి రమేష్‌గౌడ్,క ట్కూరి పాండు, తండ రమేష్‌గౌడ్,గునిగంటి వెంకటేష్‌గౌడ్,ముప్పిడి శ్రీనివాస్‌గౌడ్,మైసగోని వెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధి పై బహిరంగ చర్చకు ఎమ్మెల్యే సిద్ధమా

### .. బిఎస్పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి ప్రియదర్శిని మేడి



**నకిరేకల్, ఫిబ్రవరి 15(మనం న్యూస్):** నకిరేకల్ నియోజకవర్గంలో కొంతమంది అధికార పార్టీ ప్రజాప్రతినిధుల అవినీతికి మున్సిపాలిటీలో జరిగిన సంఘటన నిదర్శనం అని బిఎస్పి నియోజకవర్గ వెంచర్ల కోసం మున్సిపల్ చైర్మన్ లక్షల రూపాయలు వసూలు చేసినట్టు వస్తున్న వార్తలపై స్పందిస్తూ నకిరేకల్ మున్సిపల్ కేంద్రంలో స్థానిక ప్రజాప్రతినిధులు,ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు.ఇక్కడి స్థానిక ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే దారిలోనే నడుస్తున్నారన్నారు. అవినీతిపై ప్రశ్నించిన కౌన్సిలర్లను బుజ్జగించేందుకు టూర్లకు తీసుకెళ్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారన్నారు.మున్సిపల్ కార్మికులు మూడు నెలల నుంచి కనీసం జీతాలు లేక ఇబ్బంది పడుతుంటే పట్టించుకునే వారే లేరన్నారు.ప్రజల కోసం పనిచేయాల్సిన ప్రజాప్రతినిధులు పూర్తిగా పక్కదారి పట్టారన్నారు.తల్లి చేలో మేస్తే దూడ కంచమేస్తుందా అన్నట్టుంది ఇక్కడి పరిస్థితి అభివృద్ధి కోసం పార్టీ మారానని చెప్పుకుంటున్న ఎమ్మెల్యే నిజంగా ఈ విషయంపై బహిరంగ విచారణ చేయించాలి.అసలు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మున్సిపాలిటీ అభివృద్ధి కోసం తీసుకువచ్చిన నిధులు దేనిమీద ఎంత ఖర్చు చేశారో చెప్పాలన్నారు. డ్రైనేజీలు,సిసి రోడ్లు శంకుస్థాపనలతో సరిపెట్టడం అభివృద్ధా అన్నారు. చిరుమర్తి ఎమ్మెల్యే గా గెలిచినప్పటి నుండి నకిరేకల్ లో చేసిన అభివృద్ధి ఏంటో శ్వేత పత్రం విడుదల చేస్తుందన్నారు. నకరేకల్ మున్సిపల్ కౌన్సిలర్లు ఎక్కడున్నారో ప్రజలకు చెప్పాలన్నారు. గద్దపాట రమేష్, రామన్నపేట మండల ప్రధాన కార్యదర్శి నకిరేకంటి నర్సింహా, మల్లేష్, వినయ్, చింటూ, మహేష్, సురేష్ తదితరులు ప్గొన్నారు.

## కళ్యాణం.. కమనీయం

### – స్వామి వారికి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సొంత ఖర్చులతో రూ. 3 లక్షల విలువైన బంగారు ఆభరణాలు బహూకరణ



**బీబీనగర్, ఫిబ్రవరి 15 (మనం న్యూస్) :** మండలంలోని పడమటి సోమారం గ్రామంలోని శ్రీ లింగబస్వేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం రాత్రి నిర్వహించిన స్వామి వారి కల్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, స్వామి వారికి తన సొంత ఖర్చులతో చేయించిన రూ. 3 లక్షల విలువైన బంగారు ఆభరణాలు స్వామి, అమ్మవారి విగ్రహాలకు తన చేతుల మీదుగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ వాకిటి బస్వారెడ్డి, స్థానిక సర్పంచ్ తలబోయిన గణేష్ యాదవ్ లు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన పల్లకి సేవలో ఎమ్మెల్యే పాల్గొని స్వామి పల్లకిని మోస్తు ఆలయ ప్రాంగణంలో కలియతిరిగారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ భూపాల్ రెడ్డి, ఆలయ ఈవో నరెందర్ రెడ్డి, ధర్మకర్తలు, తదితర నాయకులు, భక్తులు పాల్గొన్నారు.





## సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేయాలి

### మాజీ ఎమ్మెల్యే బాలు నాయక్
### వెంకటేశ్వరనగర్(మాల్) నుంచి జోడో యాత్ర ప్రారంభం
### జోరందున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఉత్సాహం



**చింతపల్లి ఫిబ్రవరి 15(మనం న్యూస్):** రానున్న ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేయాలని.. .దేవరకొండ మాజీ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. టీపీసీసీ రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు చింతపల్లి మండలం వెంకటేశ్వర నగర్(మాల్) నుంచి బుధవారం హత్-సే-హత్ జోడో పాద యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరామ లింగేశ్వర, గొడుకొండ్ల గ్రామంలోని శ్రీవేణుగోపాల స్వామివారి దేవాలయంలో టీపీసీసీ సభ్యులు కేతావత్ బిల్యానాయక్, కిషన్ నాయక్‌తో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. చింతపల్లి ఎంపీపీ కొండూరి భవానీ పవన్ కుమార్, గొడకొండ్ల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖాధ్యక్షుడు ఖలీల్ నేతృత్వంలో పాద యాత్ర నిర్వహించారు. ఈ మేరకు వీ.టి. నగర్ నుంచి పాద యాత్ర ప్రారంభించి గొడుకొండ్ల పోలేపల్లిరాంనగర్, బోటీమిది పాలెం తండా మధనాపురం గ్రామం వరకు పార్టీ నాయకులతో కలిసి జోరుగా పాద యాత్రచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణ్, మాజీ అధ్యక్షుడు అంగిరేకుల గోవర్ధన్, మాజీ ఎంపీపీ రవినాయక్, మాజీ జడ్పీటీసీ హరిలాల్ నాయక్, కాసారపు శ్రీనివాస్, అంగిరేకుల జగదీష్, ఎండి.రషీద్ మాజీ ఎంపీటీసీ సభ్యులు మునుకుంట్ల శేఖర్ గౌడ్, ఎండి.పాష, మాజీ సర్పంచ్ కొప్పుల జంగయ్య గౌడ్, కడారి జంగయ్య, ముడిగ మల్లేష్‌యాదవ్, వార్డు సభ్యులు రఫీయా, బాణాల దయాకర్, బాదేపల్లి శ్రీకాంత్ గౌడ్, పాలకూర్ల రాజు గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పడకంటి శివ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంతు సేవాలాల్ జయంతి





**తిరుమలగిరి, ఫిబ్రవరి15(మనం న్యూస్):** తిరుమలగిరి మున్సిపాలిటి కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో శ్రీసద్గురు సేవాలాల్ మహారాజ్ 284 జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్. రఘునందన్‌రెడ్డి, కొమ్మినేని సతీష్‌కుమార్, దూపటి రవి, యాకూబ్‌నాయక్, నరోత్తంరెడ్డి, గిరిజన నాయకులు జుమ్మిలాల్, బిచ్చునాయక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**తుంగతుర్తిలో...........**

గిరిజన ఆరాధ్య దైవం సంతోష సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి వేడుకలను తుంగతుర్తి మండల పరిధిలోని దేవునిగుట్ట తండలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సంతు సేవాలాల్ దేవాలయంలో తుంగతుర్తి మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. సంతు సేవాలాల్ గిరిజనుల హక్కులు వారి జీవన ప్రమాణాలు పెంచడంలో కృషి చేశారని రాజుల కాలంలో గిరిజనులను నిర్బంధంగా హింస్తున్న తీరుకు వ్యతిరేకంగా పోరాడిన మహావీరుడని వారు కొనియాడారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీరోజి, బాస్కర్, దేశ్యా, పూజారి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి అంటేనే కేసీఆర్

**– నామాను మళ్ళీ గెలిపించుకోవాలి**

**– ఎంపీ నామ క్యాంప్ కార్యాలయంలో 62 మందికి రూ.24.42 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కూరాకుల, నల్లమల**





**ఖమ్మం, ఫిబ్రవరి 15 (మనం బ్యూరో) :** రానున్న ఎన్నికల్లో కేసీఆర్ ను మళ్ళీ మూడోసారి సీఎంగా గెలిపించుకోవడం ద్వారా మరిన్ని సంక్షేమ పథకాలను అద్భుతంగా అమలు చేసుకోగలుగుతామని జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఖమ్మం, కొత్తగూడెం, మధిర, పాలేరు, సత్తుపల్లి, వైరా,కామేపల్లి తదితర మండలాలకు చెందిన 62 మంది లబ్ధిదారులకు రూ.24.42 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయా మండలాల నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూరాకుల, నల్లమల మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పథకం దేశంలోనే ఆదర్శవంతమైనదన్నారు. ఈ పథకం ద్వారా ప్రతి వారం ఎంపీ నామ క్యాంప్ కార్యాలయంలో పేదలకు పెద్ద ఎత్తున చెక్కులు పంపిణీ చేయడం అభినంద నీయమన్నారు. నామ లాంటి నాయకుడు మనందరికీ కావాలని, రానున్న ఎన్నికల్లో మళ్ళీ నామను గెలిపించుకోవడం ద్వారా మరింత అభివృద్ధిని సాధించగలుగుతామని చెప్పారు. నామ నాయకత్వంలో పేదలకు నిత్యం ఏదో రూపంలో లబ్ధి చేకూరుతూనే ఉందన్నారు. నిత్యం పేదల గురించి ఆలోచించే నామ లాంటి నాయకులు నేటి సమాజానికి ఎంతో అవసరమని తెలిపారు. కేసీఆర్ మళ్ళీ మూడోసారి సీఎం అయితేనే మరిన్ని సంక్షేమ పథకాలు పేదలకు అందుతాయని, ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలన్నారు. తెలంగాణ రాకముందు ఖమ్మం ఎలా ఉంది.. ఇప్పుడెలా ఉందో ప్రతి ఒక్కరం ఆలోచించాలి... ఇంత అభివృద్ధి జరిగిందంటే దానికి కారణం అభివృద్ధికారకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పేదలు గురించి నిత్యం ఆలోచించే నామాను రానున్న ఎన్నికల్లో మళ్ళీ గెలిపించి, పట్టం కట్టి ఆశీర్వదించి, అండగా నిలవాలన్నారు. ఇంతటి సంక్షేమ కార్యక్రమాలు గడిచిన కాలంలో ఎన్నడూ చూడలేదని, మళ్ళీ కేసీఆర్ ను, నామను గెలిపించుకుంటేనే రాష్ట్రం, జిల్లా మరింత పురోగతిని సాధిస్తుందన్నారు. నిత్యం, ప్రతి వారం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో లక్షలాది రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పేదలకు పంపిణీ చేస్తున్నారని, ఇలా ప్రతి నెలా రెండు కోట్ల విలువైన చెక్కుల పంపిణీ జరుగుతుందని నల్లమల పేర్కొన్నారు. కార్యక్రమంలో ఖమ్మం నగర మాజీ మేయర్ డాక్టర్ పాపాలాల్ , పార్టీ వైరా, తిరుమలాయపాలెం మండలాల అధ్యక్షులు బాణాలు వెంకటేశ్వర్లు, బాశబోయిన వీరన్న, ఖమ్మం మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంకాయలపాటి లచ్చయ్య, కొణిజర్ల సొసైటీ ఛైర్మన్ చెరుకుమల్లి రవి, ఎంపీ క్యాంప్ కార్యాలయం ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ, పార్టీ నాయకులు చిత్తారు సింహాద్రి యాదవ్, ఎర్రుపాలెం సొసైటీ ఛైర్మన్ ఎం. శ్రీనివాసరావు, రైతుబంధు జిల్లా కమిటీ సభ్యులు మంకెన రమేశ్, రావినూతల సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, చింతకాని మండలం కోమట్లగూడెం మాజీ సర్పంచ్ లక్కిరెడ్డి బాబురెడ్డి, పార్టీ నాగులవంచ గ్రామ శాఖ అధ్యక్షులు శిలివేరు సైదులు, పెద్దబీరవల్లి గ్రామ శాఖ కార్యదర్శి రెడ్డిబోయిన ఉద్దండు, రఘునాధపాలెం మండల నాయకులు ప్రొద్దుటూరు కోటిరెడ్డి, సోషల్ మీడియా మధిర నియోజకవర్గ ఇన్చార్జి తాళ్ళూరి హరీశ్, నామ సేవా సమితి నాయకులు రేగళ్ల కృష్ణ ప్రసాద్, పాల్గొన్నారు.

# మండలంలో తాగు నీటి సమస్య లేకుండా చూడాలి



**జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి15(మనం న్యూస్):** వేసవిలో మండల ప్రజలకు త్రాగు నీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మినర్సయ్యయాదవ్ అన్నారు. బుధవారం అర్వపల్లిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అధికారులు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో డీఈఈ శ్రీకాంత్, ఎంపీడీవో ఉమేష్‌చారి, ఎంపీవో సందీప్‌కుమార్, ఏఈలు మహేష్, అశోక్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, మిషన్ భగీరధ లైన్మెన్స్ తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో ఉపాధి కూలీ మృతి



**ఆత్మకూర్(ఎస్), ఫిబ్రవరి15(మనం న్యూస్):** మండల పరిధిలోని ఏపూర్ గ్రామానికి చెందిన ఉపాధి కూలీ రావుల యల్లమ్మ(48) గుండె పోటుతో బుధవారం మృతి చెందారు. రోజు మాదిరిగానే ఉపాధిహామీ పనికి వెళ్లి అస్వస్తత గురైంది. చికిత్స నిమిత్తం హాస్పటల్‌కు తీసుకెళ్లగా అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. మృతురాలు యల్లమ్మకు ఇద్దరు కుమారులు, ఒకు కుమార్తె ఉన్నారు. భర్త గత 10 ఏళ్ల క్రితం ఆనారోగ్యంతో మరణించాడు. ఆమె మృతదేహానికి ఏపీవో ఈశ్వర్ పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఏపూర్ గ్రామ సర్పంచ్ సానబోయిన రజితసుధాకర్, ఉపసర్పంచ్ ఆవిరే పద్మ, అప్పయ్య, వార్డు సభ్యులు కారింగుల లింగయ్య, ఎఫ్ఏ శోభ ఉన్నారు.

# మానవ అక్రమ రవాణను అరికడదాం

**– సిడిపిఓ కృష్ణకుమారి**

**కల్లూరు, ఫిబ్రవరి 15 (మనం న్యూస్):** అడ్డమైన దారిలో అక్రమ సంపాదనకు కొంతమంది దుర్మార్గులు మానవ అక్రమ రవాణనే మార్గంగా ఎంచుకున్నారని, ముఖ్యంగా మహిళలనే లక్ష్యంగా జరుగుతుందని, మానవ అక్రమ రవాణాను అరికట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని సిడిపిఓ కృష్ణకుమారి అన్నారు. బుధవారం మహిళా శిశు సంక్షేమ శాఖ కల్లూరు ప్రాజెక్ట్ నందు ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ హైదరాబాదు వారి ఆధ్వర్యంలో మనుషుల అక్రమ రవాణా శిక్షణను స్థానిక స్త్రీ శక్తి భవన్ నందు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా స్థానిక సీడీపీఓ కృష్ణ కుమారి హాజరై శిక్షణను జ్యోతి ప్రజ్వలన ద్వారా ప్రారంభించడం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ .ప్రతి అంగన్వాడీ టీచర్ తమ పరిధిలోని అన్ని వర్గాల ప్రజల సామజిక ఆర్థిక స్థితి గతులపై అవగాహనా పెంచుకొని అందరిని అప్రమతం చేయాలనీ అన్నారు. అక్రమరవాణ,లైంగిక వేధింపులకు, వారితో చేయిస్తున్న వ్యాపారానికి వ్యతిరేకంగా గత 27 సంవత్సరాలుగా ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ పనిచేస్తుందని తెలిపారు. పద్మ శ్రీ డా. సునీత కృష్ణన్ ఆధ్వర్యంలో సంబంధిత ఐ సి డి ఎస్, పోలీస్, జ్యూడిషల్ డిపార్ట్మెంట్ సమన్వయంతో ఇప్పటి వరకు 26,500 మంది అమ్మాయిలను, మహిళలను కాపాడినట్లు తెలిపారు. ఈ శిక్షణలో టీచర్లకు లఘుచిత్రాల ద్వారా, బృంద చర్చల ద్వారా, స్కిట్ ప్లే ల ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ లు 1098, 100, 181, 1930 ల గురించి తెలుసుకొని అనుసరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ సీనియర్ కోఆర్డినేటర్ ముక్కెర సురేష్ కుమార్, ఏ సి డి పి ఓ టి రత్న, ప్రజ్వల ప్రతినిధులు శ్రావ్య, చెన్నయ్య, పాల్గొన్నారు.

# మీడియాకు కష్టకాలమే: విహెచ్

(మొదటి పేజీ తరువాయి)

జాగృతి కావాల్సిన అవసరం ఎంతైన ఉందని, ఐక్యంగా పత్రిక సంస్థలు, మీడియా సంస్థలు పని చేసి పత్రిక స్వేచ్ఛను కాపాడుకోవాలని సూచించారు. కోమటిరెడ్డి చేస్తున్న కామెంట్లపై రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు కృషి చేయాలని, నాయకులను, కార్యకర్తలను ఐక్యం చేసి పార్టీ బలోపేతానికి కోసం పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్, నాయకులు చకిలం రాజేశ్వర్రావు, అంజద్, జానయ్య, మాణిక్యం తదితరులు పాల్గోన్నారు.

# రోడ్డు భద్రత ప్రతి పౌరుడి బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. పోలీసింగ్ విధి విధానాలు, స్టేషన్ నిర్వహాణపై డీఎస్పీలు, సిఐలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తు సిబ్బందికి అవసరమైన సలహాలు సుచనలను అందించాలని అన్నారు. ఈ సమీక్ష సమావేశం ముందు కేసుల నమోదు, పెండింగ్ వివరాలను, కోర్టు కేసుల స్థితి గతుల వివరాలు, పోలీసింగ్ నిర్వహణ, కమ్యూనిటి పోలీసింగ్ పని విభాగాల నిర్వహణ మొదలగు అంశాలపై సమీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు నాగభూషణం, వెంకటేశ్వర్‌రెడ్డి, రవి, ఎఒ సురేష్‌బాబు, స్పెషల్‌బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ నరసింహ, సిఐలు రాజశేఖర్, రాజేశ్, ఆంజనేయులు, శివశంకర్, పిఎన్‌డి ప్రసాద్, నాగార్జున, ఆర్‌ఐలు శ్రీనివాస రావు, నర్సింహారావు, శ్రీనివాస్, సుపరిండెంట్ శ్రీకాంత్, ఎస్సైలు, ఐటికోర్, డిసిఆర్‌బి సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.